## నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం



.సీసీ రోడ్డుపనులు ప్రారంభిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, డిసెంబర్27, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారం భించిన ఎంపిటీసి శ్రావణ్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 12వ వార్డులో గ్రామ పంచాయతీ నిధులు 3లక్షల రూపా యలతో నూతన సీసీ రోడ్డు పనులను వార్డు మెంబర్ గంసిబాయ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఉపసర్పంచ్ అంజయ్య, మాజీ సర్పంచ్ కవిత, మాజీ ఎంపిటీసి తుల్జానాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# గిరిజన విద్యార్థి ఆత్మహత్య

**ఆమనగల్లు, డిసెంబర్27, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మున్సి పాలిటీలోని నుచ్చుగుట్టతండాకు చెందిన నేనావత్ జీవన్ (15) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని బడంగ్‌పేట్ మున్సి పాలిటీ నాదర్‌గుల్ హాస్టల్‌లో చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. చేవెళ్ల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను నాదర్ గుల్‌లో నిర్వహిస్తున్నారు. మృతుడు జీవన్ 10వ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. ఆమనగల్లు సింగిల్ విండో డైరెక్టర్ దోన్యనాయక్ మనవడు జీవన్. కాగా ఆత్మహత్యకు గల కార ణాలు తెలియరాలేదు. జీవన్ మరణంతో తల్లిదండ్రులు రమేష్ నాయక్, విజయ కన్నీరు మున్నీరుగా విలపించారు.

# రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**- తాండూరు రైల్వే స్టేషన్‌ను సందర్శించిన పీఏసీ సభ్యుల బృందం**

**- ప్రయాణికుల వసతులు, సౌకర్యాలపై ఆరా**



రైల్వే స్టేషన్‌లో సమస్యలపై ఆరా తీస్తున్న పీఏసీ బృందం సభ్యులు

**తాండూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త :** రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని దక్షణ మధ్య రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణికుల సౌకర్యాల కమిటి(పీఏసీ) సభ్యుల బృందం పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వే స్టేషన్‌ను పీఏసీ బృందం సభ్యులు సదర్శించారు. పీఏసీ బృందం కోఆర్డీనేటర్ రవిచంద్రన్‌తో పాటు సభ్యులు ఉమారాణి, మధుసూధన, నిర్వల కిషోర్, దిలీప్‌కుమార్ మల్లిక్, కైలాష్ లక్ష్మణ్ వర్మ, అబిజిత్ దాస్, సునీల్‌కుమార్, రాంకుమార్ తదితరుల బృందం తాండూరు రైల్వే స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో మౌళిక వసతులు, ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడి దేశంలోని అన్ని రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల మెరుగైన వసతులు, సౌకర్యాలతో పాటు, ప్రయాణ ప్రాంగణాల అభ్యున్నతికి చొరవచూపుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 25మంది సభ్యులతో పీఏసీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ ఆద్వర్యంలో ఇప్పటి వరకు సుమారు 18రాష్ట్రాలకు పైగా పర్యటించి 450 రైల్వేస్టేషన్‌లను సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్‌లలో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చునే వసతి వంటి సమస్యలతో పాటు ప్రయాణికుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైల్వే స్టేషన్‌లలో సమస్యలతో పాటు ప్రయాణికుల వినతులపై ఢిల్లీలోని కేంద్ర రైల్వే కార్యాలయంలో అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. కొన్ని ప్రాంతాలలో గత కరోనా సమసయంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్దరించాలని, పలు స్టేషన్‌లలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలనే విజ్ఞప్తులు రావడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా లింగంపల్లి వరకు ఉన్న ఎంఎంటీఎస్ రైళ్లను వికారాబాద్ వరకు పొడిగించాలని వికారాబాద్ జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఈ విషయాన్ని రైల్వే బోర్డు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రైల్వే స్టేషన్‌ను సందర్శించి ప్రయాణికులతో మాట్లాడారు. సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణికుల విశ్రాంతి భవనం, రైల్వే ప్లాట్‌ఫారాలను, రైల్వే శాఖ విభాగాలను పరిశీలించారు. మరోవైపు రైల్వే స్టేషన్ పరిధిలో పలు సమస్యలపై బిజేపీ నేతలు బోర్డు సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు సదానంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్‌కుమార్, మాజీ జిల్లా గంథ్రాల చైర్మన్ మురలీకృష్ణగౌడ్, నాయకులు నరేష్ మహారాజ్, మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు సాహు శ్రీలత, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నాయకులు బంటరం భద్రేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు తాండూరు మీదుగా వెళ్లే రైళ్ల సర్వీసులను పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని పీఏసీ సభ్యురాలు ఉమారాణికి వినతిపత్రం అందజేశారు.



జిల్లెడు చౌదరిగూడ మండలంలో కురుస్తున్న పొగమంచు



షాద్‌నగర్-కంది జాతీయ రహదారిపై లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనలు

## కమ్ముకున్న పొగమంచు....

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఉదయం పొగమంచుతో కమ్ముకుపోయింది. ఉదయం పొగమంచు కమ్ముకుపోవడంతో రోడ్డుపై ఎదురుగ వస్తున్న వాహనదారులను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో ఉదయం పొగమంచు కురువడం వల్లన పొలాలకు వెల్లే రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం దాదాపు 8గంటల వరకు పొగమంచు కురిసింది.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో మంగళవారం ఉదయం నుంచే మంచుదుప్పటి కమ్మేసింది. ఉదయం 8గంటలకు వరకు కూడా పొగమంచు ఉండటంతో వాహనదారులు లైట్లు వేసుకొనే జాతీయ రహదారి మీదుగా వెళ్లారు. ద్విచక్రవాహనదారులు కాస్తా ఇబ్బందులు పడ్డారు. పంట చేలన్నీ మంచు దుప్పటి నీడలో ఆహ్లాదకరంగా కనిపించాయి.

## చందన్‌వెల్లి భూనిర్వాసితుల దీక్ష 150రోజులు



వంట వార్పు చేసుకుని భోజనం చేస్తున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

**షాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన మంగళవారానికి 150వ రోజుకు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా చందన్ వెల్లి భూనిర్వాసితులు మాట్లాడుతూ.... అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మాతాతల కాలం నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అరుహ్లైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందే వరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, భూనిర్వాసితుల సంఘం సభ్యులు బైండ్ల నర్సింలు, రాంబాబు గౌడ్, అనంతం, భూషన్, దయాకర్, గూడూరు జంగయ్య, భాగ్యమ్మ, సత్తయ్య, మల్లేష్, లంబాడి చావలి, కిషన్, అంజయ్య, పెంటమ్మ, శంకర్, బాలమ్మ, శోభ, పుష్పమ్మ, గుండాల మంజుల, నర్సింలు, ఎల్లేష్, అంతయ్య, రంగం, రాంచెంద్రయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ఈ కష్టాలు మాకెన్నాళ్లు ?

**-ఆగని ఎక్స్‌ప్రెస్ బస్సులు...అవస్థలో ప్రజలు**

**నందిగామ డిసెంబర్27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశ్రామిక ప్రాంతమై ఉండి నిత్యం ప్రజలు ,వ్యాపారులు రైతులు, కార్మికులు పారిశ్రామిక వెత్తల ఉద్యోగస్తులు, విద్యార్థులు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో పలు డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడం విచారకమని ఈ ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పాత జాతీయ రహదారి మరమ్మతు పనులు పూరైన అరకొర బస్సులను నడపడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని వాపోతున్నారు. తలాపునే సముద్రమున్న...తాగునీటికేడ్చినట్లు షాద్‌నగర్ ఆర్టిసి డిపో సమీపంలో ఉన్న కూడా నందిగామలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలకపోవడ దురదృష్టకరమంటూ ఆర్టిసి యాజమాన్య నిర్వాహన తీరుపై జనం దుమ్మెత్తి పోస్తున్నారు. కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కేవలం పది పదిహేనుమంది ప్రయాణికులు వెళ్తున్న నందిగామలో మాత్రం ఆపడం లేదనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చుట్టూ పది ఊర్లకు ముఖ్యకూడలియై మండల కేంద్రం అయి ఉన్న ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖ ఆర్టిసి ఉన్నతాధికారులు నందిగామలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కొరుతున్నారు.

# మున్సిపల్ చైర్మన్ హఠావో మేడ్చల్‌కు బచావో

**-సొంత పార్టీ కౌన్సిలర్ల నిరసన**

**-చైర్మన్, కమిషనర్‌కు నిరసన సెగ**

**-ఎవరూ చెప్పినా వినేది లేదంటూ కౌన్సిలర్ల పట్టు**



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

**మేడ్చల్, డిసెంబర్ 27. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌ల అరాచకం కొనసాగుతున్నదని మూకుమ్మడిగా 15 మంది మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. అధికార పార్టీకి చెందిన మేడ్చల్ మున్సిపల్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ వ్యవహారానికి నిరసనగా అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లే మున్సిపల్ కార్యాలయం అవరణలో గాంధీ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. నల్ల కండువాలు కప్పుకుని అక్కడే బైఠాయించినిరసన తెలుపడమే కాకుండా చైర్ పర్సన్‌కో హఠావో మేడ్చల్ కో బచావో... వద్దురా నాయనా అవినీతి పాలన అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చైర్మన్, కమిషనర్ తీరు కౌన్సిలర్లను అగౌరవపర్చే విదంగా కాకుండ తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసే విదంగా ఉందని వారు ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు కుంటు పడ్డాయని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిబందనలకు విరుద్దంగా డబ్బులు డ్రా చేస్తూ మున్సిపాలిటీని అదోగతిగా మార్చారని ద్వజమెత్తారు. మున్సిపాలిటీలో మున్సిపల్ వాహనాల డిజిల్ విషయంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, మున్సిపల్ అభివృద్ధి పేరుతో వేలాటి లీటర్ల డీజిల్‌ను అక్రమంగా వాడుకున్నారని, మున్సిపల్ వాహానాలకే కాకుండ అధికారులు, చైర్మన్ బందువులతో పాటు వారి ఇష్టం వచ్చిన విదంగా డిజిల్ అక్రమానికి పాల్పడి అధికమొత్తంలో కాజేశారని ఆరోపించారు. అంతే కాకుండా సమావేశాల్లో తీర్మానించిన పనులను పక్కన పెట్టి కొత్త పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. చైర్మన్‌కు అనుగుణంగా కమిషనర్ కూడ వత్తాసు పలుకుతూ కౌన్సిలర్లమైన తమను వార్డులల్లో తిరగనీయకుండా చేసి ప్రజల్లో తమను అవహేళన చేసే విదంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో తాము జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ శాఖ కమిషనర్ (సీడీఎంఎ) కు ఫిర్యాదు చేశామని దీనిపై వెంటనే స్పందించకుంటే తాము తీవ్ర స్థాయిలో నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు దేవ, కౌడే మహేష్, గణేష్, హరికృష్ణ, సాయికుమార్, స్వామి యాదవ్, కృష్ణవేణి రవీందర్‌రెడ్డి, అర్చన సందీప్‌గౌడ్, మాధవ నరేందర్, ప్రియాంక మధూకర్, మానస శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

## చెటెరుకుంట చెరువుకట్ట

# కల్వర్టు పనులు నిలిపివేత

**-వాహనదారులకు తప్పని ఇబ్బందులు**

**-పైపుల లోతు పెంచకపోవడంపై అభ్యంతరం**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద ఉన్న చెటెరుకుంట కల్వర్టు పనులు నిలిచిపోయాయి. గతంలో భారీ వర్షాలకు వరదల కారణంగా చెరువు కట్ట తెగిపోగా పైపులు వేసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. ఇక్కడ వంతెన నిర్మించి పర్మనెంట్‌గా వరద సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు గత సంవత్సర కాలంగా డిమాండ్ చేస్తున్నారు. కల్వర్టు మీద రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా మారి దుమ్ముతో వాహనదారులు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. కాగా గత జూన్ 27న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి రూ.23 లక్షలు మంజూరు చేస్తూ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం విధితమే. గత ఐదు నెలలుగా టెండర్ల, కాంట్రాక్టర్ విష యంలో జాప్యం జరుగగా నిర్మాణ పనులు చేపట్టడంలో అధికారులు ఆల స్యం చేశారు. ఎట్టకేలకు ఆర్‌అండ్‌బి అధికారులు ఈనెల మొదటివారంలో ప నులను చేపట్టారు. చెరువు నీరు రాకుండా మట్టితో కట్ట చేసి ప్రస్తుతం ఉన్న రెండు పైపుల స్థానంలో మరో రెండు చొప్పున 4 పైపులను రెండువైపులా ఏర్పాటు చేసేందుకు పనులు నిర్వహిస్తున్నారు. ఆర్‌అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఇ పరమేశ్‌లు పనులను పర్యవేక్షించారు. అదనంగా వేస్తు న్న రెండు పైపులను మరింత లోతుగా తవ్వి వేయడం ద్వారా వరద సమస్య ఉండదని కౌన్సిలర్ మల్లేశ్ ఆర్‌అండ్‌బి అధికారులతో వాదించారు. గతంలో అత్యవసరంగా వేసిన పైపులు లోతుకు వేయకపోవడంతో చెరువులో నిల్వ సామర్థ్యం పెరిగి స్మశానవాటికలో సమాధులు మునిగిపోతుండంతో పాటు చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడిందని మల్లేశ్‌తో పాటు అంబేద్కర్‌నగర్ వాసు లు మంత్రి మల్లారెడ్డికి తెలియజేయగా మంత్రి ఆదేశాలతో కాంట్రాక్టర్ పను లు నిలిపివేసి వెళ్లిపోయారు. దీంతో రోడ్డుపై గుంతలు తవ్వగా ప్రమాద కరంగా మారాయి. రెండు వైపులా వచ్చే వాహనాలతో ఎదులాబాద్ రోడ్డు కళాశాలలు, పాఠశాలల, ఆర్టీసీ బస్సులు, ఆటోలతో రోడ్డు రద్దీగా ఉంటుం ది. కల్వర్టు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేయడంతో స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇరిగేషన్ నిబంధనల మేరకు పైపులు వేస్తున్నామని లోతుగా వేయడానికి అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పనులు చేస్తుండగా రోడ్డు అలుగు కల్వర్టును ఆపి వేయించడం అభివృద్ధికి ఆటంకం కల్గిస్తుందన్నారు. వాహనదారుల ఇబ్బందుల దృష్ట్యా మంత్రి మల్లారెడ్డి వెంటనే స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన కల్వర్టు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఘట్‌కేసర్ చెటెరుకుంట కల్వర్టు పనులు నిలిచిపోయిన దృశ్యం

## జిల్లా యువజన ఉత్సవాలు-2023కు దరఖాస్తుల స్వీకరణ

**-3వ తేదీన కలెక్టరేట్‌లో ఉత్సవాల నిర్వాహణ**

**-మేడ్చల్ జిల్లా డివైఎస్‌ఓ బి.బలరామారావు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 27, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2023 జనవరి 3వ తేదీన నిర్వహిస్తున్నందున పాల్గొనే వారు జనవరి 2వ తేదీలోపు ధరఖాస్తులు కలెక్టరేట్ సంబంధిత కార్యాలయంలో చేసుకోవాలని మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల అధికారి బి. బలరామారావు కోరారు. సంచాలకులు, యువజనసర్వీసుల శాఖ, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన ఉత్సవాలు మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లో జనవరి 3వ తేదీన ప్రజావాణి హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు జానపద నృత్యం (గ్రూపు సభ్యులు 20మందికి గరిష్టంగ ఉండాలి), జానపద సంగీతం (గ్రూపు సభ్యులు 10మంది గరిష్టంగ ఉండాలి), ఉపన్యాసం, వకృత్వం (హింది లేదా ఇంగ్లీష్ భాషలలో నిర్ణయించబడిన అంశం నుంచి), కబడ్డీ ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా ఎంపిక ట్రైల్స్ నిర్వహించి ఎంపిక చేయటం జరుగుతుంది. 15సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల ఆసక్తిగల అభ్యర్థులుగ ఉండాలి, మేడ్చల్ జిల్లా వాసులుగ ఉండాలన్నారు. జిల్లా వాసిగ ఆధార్‌కార్డు జిరా క్స్ కాపి, వయస్సు రుజువు జనన ధృవీకరణపత్రం లేదా ఎస్ఎస్‌సి మెమో, 3పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉం టుందన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం కలెక్టరేట్ కార్యాలయంలో ధరఖాస్తులు నేరుగా లేదా ఇమె యిల్ ఐడి ద్వారా జనవరి 2వ తేదీ సాయంత్రం 5గంటలలోపు సమ ర్పించాలని జిల్లా అధికారి బలరామారావు సూచించారు.

## రైతు బంధుతో ప్రతి రైతు ఇంటా సంక్రాంతి

**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**-నియోజకవర్గ రైతులకు 61.52 కోట్ల రైతు బంధు సాయం**

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగ చేపట్టిన రైతుబంధు పథకంతో పాటు రైతులకు మేలు చేసే అనేక పథకాలతో అన్నదాతల కుటుంబాల్లో అనందం వెల్లివిరిసిందని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఒ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సంక్రాంతి పండగకు ముందే యాసంగి పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయడంతో ప్రతి రైతు ఇంటా సంక్రాంతి పండుగా ముందే వచ్చిందన్నారు. నియోజకవర్గానికి చెందిన 55217మంది రైతులకు గాను 61.52 కోట్ల యాసంగి కాలం పంట పెట్టుబడి సాయం నిధులు ముఖ్యమంత్రి కేసిఆర్ విడుదల చేసినట్లు చెప్పారు. దేశంలో ఏక్కడా లేని విదంగా అన్నంపెట్టే రైతులకు ముఖ్యమంత్రి కేసిఆర్ పంట పెట్టుబడి సాయం అందజేసి రైతుబాంధవుడిగా నిలిచారని కోనియాడారు. కేంద్రం నుండి న్యాయబద్దంగా తెలంగాణకు రావలసిన నిధులు విడుదల చేయకున్నా ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ముందుగానే సంక్రాంతి పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రాంథాలయ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, చీరాల రమేష్, కర్నాటి రమేష్, కొత్త కిషన్ గౌడ్, ఎంపిపిలు నర్మద, కృపేష్, జడ్పిటిసి జంగమ్మ తదితరులున్నారు.

## ఫార్మా ఏర్పాటుపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టమైన వైఖరి చెప్పాలి

**-మల్‌రెడ్డి రంగారెడ్డి**




పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు

**యాచారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త** నాడు ఫార్మాసిటీ ఏర్పాటు వద్దని చెప్పిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుతం తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఛలో ఆర్డీవో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గునగల్ గేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్మా వ్యతిరేకిని అంటూ కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి మంత్రి పదవి కోసం గెలిచిన పార్టీని వదిలేసి టిఆర్ఎస్‌లో చేరారన్నారు. ప్రస్తుతం ఫారా మసిటీ ఏర్పాటుపై తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని తాకట్టు పెట్టే దుస్థితి నేడు నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ ఉండదని ధీమా వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ కాకుండా ఇతర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఫార్మాసిటీ రద్దు కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల స్వలాభం కోసం ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న ఫార్మా సిటీ ఏర్పాటు చేయడం చాలా దురదృష్టకరమన్నారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. కెసిఆర్, కెటిఆర్‌ల మెప్పు కోసమే ఈ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ జరిగిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, మారె ్కట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, నాయకులు దార చెన్నయ్య, సత్యనారాయణ, నరసింహ, కొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల డిఏ, సమస్యలపై చర్చించిన టిఎన్‌జిఓస్ నాయకులు

**-టిఎన్‌జిఓ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమావేశం**

**-బిల్‌కలెక్టర్ల, కంప్యూటర్ ఆపరేటర్ల ఫోరం జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ పంచాయతీ కార్యదర్శుల సమావేశం, బిల్‌కలెక్టర్ల, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా కమిటీ ఎన్నికను ప్రకటించిన టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం ఈసి మెంబర్ పి. ఈశ్వర్, జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్, పాల్గొన్న అధ్యక్షులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 27, ప్రభాతవార్త** ఉద్యోగుల డిఏ, పలు సమస్యలపై జిల్లా టిఎన్‌జిఓస్ పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో చర్చించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆఫీస్‌లో మేడ్చల్ జిల్లా ఉద్యోగుల జెఏసి చైర్మన్, టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు బి. రవిప్రకాశ్ అధ్యక్షతన తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ పంచాయతీ కార్యదర్శుల కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరిగింది. దీనిలో ముందుగా ఉద్యోగుల సమస్యలపై, డిఏకు సంబంధించి పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఆ తరువాత పంచాయతీల బిల్‌కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్స్ ఫోరం ఎన్నికలు నిర్వహించారు. దీనిలో నామినేషన్లు సింగిల్స్‌గ రావటంతో ఏకగ్రీవంగ ఫోరం కమిటీ ఎన్నిక జరిగినట్లు టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం కమిటీ ఈసి మెంబర్ పి. ఈశ్వర్ ప్రకటించారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఏ. మహేందర్‌రెడ్డి (బిసిజిపి పూడురు), కార్యదర్శిగా పి. సతీష్ (బిసిజిపి చీర్యాల) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. గోపాల్, సంయుక్త కార్యదర్శిగ(మహిళ) డి. మనోహర, కోశాధికారిగ డి. వెంకట్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. రంజిత్‌కుమార్, ప్రచార కార్యదర్శిగ పి. తారక్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్స్‌గా ఎం. రమేశ్, కె. కోటేశ్వర్‌రెడ్డిలు ఏకగ్రీవంగ ఎన్నికైనట్లు పి. ఈశ్వర్ ప్రకటించారు. ఈ సమావేశంతో పాటు ఎన్నిక కార్యక్రమంలో వారితో పాటు జిల్లా పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులు కొర్రెముల భాస్కర్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, సహకారశాఖ సెంట్రల్ ఫోరమ్ ఉపాధ్యక్షులు హరి, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్షులు సత్యం, మల్కాజ్‌గిరి యూ నిట్ కార్యదర్శి రాంచంద్రం, శశికుమార్, రవీందర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, ఉష, సునీత, శ్రీనివాస్‌రెడ్డి, భాషా, రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారపల్లిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా చైర్మన్‌కు వినతి



నారపల్లిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి మంగళవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి నారపల్లి గ్రామంలో ఐదు వందల గజాల స్థలాన్ని గ్రంథాలయ ఏర్పాటుకు కేటాయిస్తామని కొత్తగా గ్రంథాలయాన్ని నిర్మించేదీ శగా ఏర్పాట్లు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు విజ్ఞా పన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్‌తో పా టు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సి లర్ సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయ కులు అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి



వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మంగళవారం ఎంపిపి వ్యవసాయ అధికారి ఎం.ఏ.బాసిత్, ఏఈఓలతో సమావేశం నిర్వహించారు. ఏఓ రైతులకు అందుబాటులో ఉండకుండా నామమాత్రంగా విధులకు హాజరవుతున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు పంటల సాగుపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేయాల్సి ఉండగా రైతులకు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విధులకు సక్రమంగా హాజరు కాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపిపి స్పష్టం చేశారు. వ్యవసాయ విస్తరణాధికారులు సురేశ్‌రెడ్డి, జగదీష్, సీనియర్ సహాయకులు కుమార్‌లు ఉన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలి



విద్యార్థులకు బెంచీలు పంపిణీ చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్, జడ్పీటీసీ

**షాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలని రంగారెడ్డి జిల్లా జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి తెలిపారు. షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం బెంచీలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లోనూ రాణించాలన్నారు. అన్ని రంగాల్లో ముందున్నప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కొల్తూర్ పెద్ద చెరువులో రైతు మృతదేహం లభ్యం

**-పొలం వద్దకు అని వెళ్లి చెరువులో మృత్యువాత**

**శామీర్‌పేట, డిసెంబరు 27, ప్రభాతవార్త**

కొల్తూర్ గ్రామానికి చెందిన రైతు దుర్గం సత్యనారాయణ (42) ఆ గ్రామ పెద్ద చెరువులో పడి మృతిచెందారు. మంగళవారం ఉదయం ఆయన మృతదేహాన్ని పోలీస్ సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు,స్థానికులు కలిసి చెరువులో అన్వేషించి గల్లంతైన సత్యనారాయణ మృతదేహాన్ని వెలికి తీశారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితుల, పోలీసుల కథనం ప్రకారం కొల్తూర్ గ్రామానికి చెందిన దుర్గం సత్యనారాయణ (42) వ్యవసాయం చేస్తున్నారు. అయితే 26వ తేదీన అర్ధరాత్రి ఇంటి నుంచి అర్ధరాత్రి పొలం వద్ద పడుకోవటానికి వెళ్తున్నట్లు భార్యతో చెప్పి వెళ్లారు. అయితే అంతకు ముందు రోజు ఉదయం ట్రాక్టర్‌తో కొంత పొలం దున్నటం జరిగిందని, మళ్లీ తెల్లవారు జామున దున్నాల్సి ఉందని వెళ్లినట్లు తెలిపారు. అయితే ఉదయం 6గంటల సమయంలో సత్యనారాయణకు అతని భార్య మంజుల ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదని, ఇంటికి రాలేదని అతని భార్య, ఆయన తమ్ముడు, గ్రామస్థులు పలువురు కలిసి పొలం వద్దకు వెళ్లగ కనిపించలేదన్నారు. దీంతో కొల్తూర్ పెద్ద చెరువు వద్ద సత్యనారాయణకు సంబంధించిన నలుపు రంగు చెక్స్ షర్టు, బ్లాక్ కలర్ ప్యాంటు ఉన్నట్లు, ఒక జత చెప్పులు, ఫోన్ కూడ అక్కడే ఉన్నట్లు, అతను ఆ చూకి తెలియ లేదన్నారు. తీరా పరిసరాల్లో అంతా చూసినా కనిపించ లేదని వెంటనే పోలీసులకు సమాచారం అందించటంతో చెరువులో పడి ఉంటాడని భావించి చెరువులో పోలీస్‌సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కలిసి చెరువు నీటిలో వెతకగా సత్యనారాయణ మృతిచెందినట్లు గుర్తించి ఆ మృతదేహాన్ని వెలికి తీసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. శామీర్‌పేట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చురికి తరలించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### జిల్లాలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేయనుంది

నాగారం డిసెంబర్27,ప్రభాతవార్త : రిన్యూ పవర్ ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ దాని గిఫ్ట్ వార్మ్త్ ప్రచారం యొక్క 8వ.ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈచొరవ ద్వారా కంపెనీ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తో సహ పది రాష్ట్రాలలో 30వేల దుప్పట్లను పంపిణీ చేస్తుంది. ప్రతిష్టాత్మక డ్రైవ్ డిసెంబర్‌లో ప్రారంభమై జనవరి 2023 వరకు కొనసాగుతుంది.వీటిలో మహబుబ్‌నగర్, కామారెడ్డి,మంచిర్యాల,వనపర్తి,వరంగల్,సంగారెడ్డి,హైదరాబాద్ రాజన్న సిరిసిల్ల,జనగాం,కొత్తగూడెం సహ రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాలో మొత్తం 29వేల దుప్పట్లు పంపిణీ చేయనున్నారు.ఈ సంవత్సరం ప్రచారం లక్ష్యం దాని మునుపటి ఎడిషన్ నుండి గణనీయమైన పెరుగుదల కంపెనీ సుమా రు 2లక్షల 20వేల దుప్పట్లను పంపిణీ చేసింది.ఈ సందర్భంగా ఆఫీసర్ వైశాలి నిగమ్ సిన్హా మాట్లాడుతూ..అసవరంలో ఉన్న కమ్యూనిటీలకు తిరిగి ఇవ్వడం ఎల్లప్పుడు రిన్యూ పవర్ మాకు ఒక లక్ష్యం మరియు గిఫ్ట్ వార్మ్త్ యొక్క ఎనిమిదవ విజయవంతంమైన ఎడిషన్‌ను ప్రారంభినందుకు గర్విస్తున్నామన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా సిఎం కెసిఆర్

**ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**



లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):** ప్రతి పేదింటి ఆడబిడ్డకు సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వర్గల్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన 89 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుండి పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. పుట్టిన వెంటనే అమ్మ ఒడితో ప్రారంభమైన పథకం పెళ్లికి పెద్దన్నగా మేనమామగా ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటేనని తెలిపారు. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, కులమత భేదాలు లేకుండా పథకాలను వర్తింపజేస్తూ భరోసా ఇస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. బిజెపి అవలంబిస్తున్న విధానాలను ప్రతి బిఆర్‌ఎస్ కార్యకర్త, నాయకులు గడపగడపకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పైరవీలకు, లంచాలకు తావులేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడాలేనివిధంగా రాష్ట్రంలో అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జాలిగామ ఇర్రి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### మహాపడిపూజలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచారం గ్రామంలో అయ్యప్ప మహాపడిపూజ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నియమనిష్టలతో అయ్యప్పస్వామి మాలధారణ స్వీకరించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లతా రమేష్‌గౌడ్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, బిఆర్ ఎస్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## 30న దుబ్బాక బస్టాండ్ ప్రారంభం

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**దుబ్బాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఈ నెల 30న దుబ్బాక పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ఆదర్శ బస్టాండ్ ప్రారంభంతో పాటుగా మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం, నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి మంత్రి హరీష్‌రావు, ఆర్టిసి కార్పోరేషన్ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, రోడ్డుభవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి రావడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి వస్తున్న మంత్రులకు ఘనంగా స్వాగతం పలకడంతో పాటుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకలో ప్రజాప్రతినిధులకు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులుకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు వస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు రావడం జరుగతుంది వచ్చె ప్రజలకు తగిన సౌకర్యలు కల్పిచాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో మెదులుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దుబ్బాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామంలో సోమవారం జరిగింది. మృతికి గల కారణాలు భూంపల్లి ఏఎస్‌ఐ బిక్యా నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన రెడ్డబోయిన స్వామి(45) వ్యవసాయ పనిచేసుకుంటు కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. సోమవారం స్వగ్రామమైన ఆకారం గ్రామం నుండి అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెలుతుండగా మార్గ మధ్యలో ఎస్‌బిఆర్ గార్డెన్ వద్ద ద్విచక్ర వాహనం సైడ్ స్టాండ్ తీయక పోవడం ఒక కారణం అయితే అతి వేగంగా వెలడంతో వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడడంతో తలకు తీవ్రం గా గాయం కావడం జరిగింది. తలకు తీవ్రంగా గాయం కావడంతో స్థానికులు 108కి సమాచారం అందించడంతో దుబ్బాక ప్రభుత్వం ఆస్పత్రికి తరలిస్తు క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందడని తెలిపారు. మృతిని భార్య మంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్‌ఐ బిక్యా నాయక్ తెలిపారు.

## చెరువులో పడి వృద్ధుడు మృతి

**దుబ్బాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా కనబడకుండా పోయిన వృద్ధుడు చెరువులో పడి శవమై తేలిన సంఘటన దుబ్బాక మండలంలో రామక్కపేట గ్రామంలో మంగళవారం జరిగింది. మృతికి గల కారణాలు దుబ్బాక ఎస్‌ఐ బత్తుల మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట మండలం బక్రీచెప్యాల్ గ్రామానికి చెందిన జక్కుల రంగయ్య(60) గత ఆరు నెలల నుండి తన కూతురు నివాసమైన రామక్కపేట గ్రామంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో కొంత కాలంగా మద్యానికి బానిసై, అప్పుడప్పుడు మతిస్థిమితం తప్పినట్లు ప్రవర్తించేవాడు. ఈ నెల 21న రాత్రి సుమారు 8 గంటలకు అందరు పడుకున్న సమయంలో ఇంట్లో నుండి బయటికి వెళ్ళిపోయాడు. దాంతో కుటుంబికులు రంగయ్య కోసం తీవ్రంగా గాలించి దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో 25న తప్పి పోయాడని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం గ్రామంలో చెరువులో మృతదేహం కనబడడంతో దుబ్బాక పోలీసులకు సమాచారం అందించారు. మృత దేహం బాగా కుళ్ళిపోవడంతో చెరువు వద్దె శవపరీక్ష నిర్వహించి మృత దేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కుమార్తె జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయ్యడం జరిగిందని తెలిపారు.

## జాతీయస్థాయి ఆర్ట్స్ పోటీలలో పతకాలు సాధించిన లక్డారం విద్యార్థులు

**పటాన్‌చెరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ముంబైకి చెందిన రంగోత్సవం సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఆర్ట్స్ పోటీలు కార్టూన్ మేకింగ్, కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, టాటూలలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లక్డారం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు పథకాలను సాధించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగోత్సవంలో వివిధ రంగాలలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 14 మంది విద్యార్థులకు బహుమతులు లభించాయి. జాతీయస్థాయిలో, మెరిట్ ట్రోఫి, సర్పైజ్ గిఫ్ట్, ఎక్స్‌ప్రెస్ స్కిల్ అవార్డు, గోల్డెన్ ఆర్ట్ మెరిట్ అవార్డు, కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్-5, సిల్వర్ మెడల్-5, వీటితో పాటుగా డ్రాయింగ్ టీచర్ గుండు శివకుమార్, కళా భూషణ్ అవార్డు, ప్రధానోపాధ్యాయులు పిపి రాథోడ్ లకు కృస్టిషీల్ పురస్కారం లభించింది. ఈ బహుమతులను మండల విద్యాధికారి పి పి రాథోడ్, ఉపాధ్యాయురాలు, మాధవిల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకటేశం, విద్యార్థులు, పోషకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తనపై పోటి చేసి గెలువాలి : కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్

**దుబ్బాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో దుంపలపల్లి నాలుగవ వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్ ఎమ్మెల్యే రఘునందన్ రావుపై ఓపెన్ చాలెంజ్ చేయడంతో పాటుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి నాలుగవ వార్డులో తనపై పోటి చేసి గెలువాలని సవాల్ విసిరారు. మంగళవారం దుబ్బాక మండలంలోని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి స్వగ్రామంలో ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా దుబ్బాక పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి ఇప్పటి వరకు ఏ ఒక్క రూపాయి కేంద్రం నుండి తెచ్చిన దాఖలు లేవని, మైక్ దొరుకుతే మాటలు కోటలు దాటుతాయి కాని అభివృద్ధికి ఏ ఒక్క పైస పెట్టెది లేదని ఆరోపించారు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని ప్రజలు ఎన్నికల్లో రెండు సార్లు ఆశీర్వదించారని, ఎంపి ప్రజలు మెచ్చిన నాయకుడన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడాన్ని జీర్ణించుకోలేకనే ఎంపిపై ఎమ్మెల్యే రఘునందన్ రావు తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. ఎంపిని విమర్శించేస్థాయి నీకులేదన్నారు. ఈ కార్యక్రమంలో మిర్‌దొడ్డి ఎంపిపి గజ్జెల సాయిలు, దుబ్బాక పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, అక్బర్‌పేటభూంపల్లి బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, దుబ్బాక మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్, వార్డు కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, కురపాటి బంగారయ్య, బత్తుల స్వామి, ఆస యాదగిరి, దుబ్బాక బాలకిషన్ గౌడ్, దీవిటి కనకయ్య, ఆస స్వామి, బిఆర్‌ఎస్ నాయకులు రాజమౌళి, బీమసేన, చింత కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, గన్నె భూంరెడ్డి, పల్లె రామస్వామి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, లొంక లచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ధరణితో దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర నాయకులు, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్**

**పటాన్‌చెరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ధరణితో ప్రజలకు దగా చేసిందంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌పై పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు టి నందీశ్వర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధరణి పోర్టల్ ద్వారా అనేక భూ సమస్యలను సృష్టించారని ఆరోపించారు. ఆ సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేస్తూన్నారని ఆరోపించారు. లక్ష రూపాల ఋణ మాఫి ఇస్తామని చేపిప ఎనిమిదేండ్లు గడుస్తున్న ఇప్పటి దాని ఊసే ఎత్తడం లేదన్నారు. రైతులు పండిచన ప్రతి గింజను తరలించి డబ్బులు సంపాదిస్తున్న ఘణత టిఆర్‌ఎస్ ప్రభుత్వాది, టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలదే అన్నారు. రైతుల ఆగ్రహానికి టిఆర్‌ఎస్ ఆగడాలకు చెక్ పడుతుందని చెప్పారు. నిలువునా ముంచే పద్ధతికి ఇక చరమగీతం పాడుతారని తెలిపారు. రైతుల కన్నీటి ఉసురుతో కెసిఆర్ దుకాణం, బంద్ చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డిరెడ్డి, సి గోదావరిఅంజిరెడ్డి, మహేందర్, రాష్ట్ర, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మండల మహాపూజ

**మెదక్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** వేద పండితుల మంత్రోచ్ఛరణలు.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ.. అయ్యప్ప స్వాముల శరణు ఘోష.. భక్తుల జయజయ ద్వానాల నడుమ అయ్యప్ప స్వామి మహా మండల పూజ మంగళవారం మెదక్‌లో వైభవంగా జరిగింది. స్థానిక అయ్యప్ప దేవాలయంలో ఉదయం సుప్రభాత సేవ, స్వస్తి వచనము నిర్వహించారు. అనంతరం గురు స్వాములు హిరదాస్, వైద్యరాజు, శ్రీగణేష, శ్రీసుబ్రహ్మణ్య పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి రుద్రాభిషేకం, పంచామృత అబి.షేకం, సహస్ర నామార్చన, నక్షత్ర హారతి, భూతనాథస్తుతి నిర్వహించారు. ఈ సందర్బంగా భజన బృందం ఆలపించిన పాటలు అలరించాయి. వేలం పాట దక్కించుకున్న గుండు రమేష్ స్వామి సన్నిధానం స్వాములు పడి వెలిగించారు. మహాపూజ సందర్బంగా 121 జ్యోతులు వెలిగించారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, పురపాలిక ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్ పూజలో పాల్గొ న్నారు. పూజ అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సి లర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, యజుర్వేద పండితులు ఆదిత్య వర్ధన్ శర్మ, పూజారి అశోక్,గురుస్వాములు లక్ష్మీపతి, శంకర్, రామాంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, పురం వెంకట్ నారాయణ, అయ్యప్ప సమాజం బాధ్యులు చంద్ర పాణి, కొండ శ్రీనివాస్, వీరకుమార్, శ్రీధర్, శివరామకృష్ణ, శ్రీపాల్‌పాల్గొన్నారు.

# జడ్పీటీసి మల్లేశం కుటుంబానికి అండగా ఉంటాం

**ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**నిందితులను పట్టుకునేవరకు అంత్యక్రియలు నిర్వహించొద్దని బంధువుల ఆందోళన**

**ఎమ్మెల్యే నచ్చజెప్పడంతో ఆందోళన విరమణ**

**అంత్యక్రియల్లో పాల్గొన్న పలువురు నేతలు**

**చేర్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** హత్యకుగురైన జడ్‌పిటిసి శెట్టె మల్లశం అంత్యక్రియలు మంగళారం సొంత గ్రామమైన చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో జరిగాయి. అంతిమ యాత్రలో పాల్గొనడానికి పలువురు రాజకీయ నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరిరెడ్డితోపాటు మెదక్ ఎంపి కొత్త ప్రభా కర్‌రెడ్డి, సిద్ధిపేట జిల్లా చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ, జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, నాగ పూరి రాజలింగం మల్లేశంకు నివాళులర్పించారు. అతడి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియ జేశారు. అంతిమయాత్రలో పాల్గొని ఎమ్మెల్యే ముత్తి రెడ్డి పాడెమోశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ జడ్పిటీసి మల్లేశం కుటుంబానికి బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. హత్య చేసిన నిందితులను త్వరలో పట్టుకుని కఠినంగా శిక్ష విధించేలా చూస్తామన్నారు. అంతిమయాత్రలో పలు మండలాల జడ్పీటీసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు భారి ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

**అనుమానితుల ఇళ్లపై మృతుడి బంధువుల దాడులు**

స్వగ్రామంలో ఉన్న అనుమానితుల ఇళ్లపై మృతుడి బంధువులు, స్థానికులు దాడులు నిర్వహించారు. నిందితులను పట్టుకునేవరకు అంత్యక్రియలు నిర్వహించొద్దని పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. అను మానితుల కార్లను, బైకులను ధ్వంసం చేశారు. దీంతో పోలీసు బలగాలు గ్రామంలో పెద్దఎత్తున మోహరించారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని బంధువులకు, స్థానికులకు నచ్చజెప్పడంతో ఉద్రిక్తత సద్దుమణింది.



పాడే మోస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి(ఇన్‌సెట్‌లో మృతుడు మల్లేశం)



అనుమానితుల ఇళ్లపై దాడులు నిర్వహిస్తున్న బంధువులు



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బీడీ కార్మికులు

## కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికుల ఆందోళన

**సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండలం తడ్కపల్లి గ్రామానికి చెందిన బీడీ కార్మికులు తకు కేటాయించిన ఇండ్ల స్థలాను తకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1993లో వంద మంది బీడీ కార్మికులకు గ్రామంలో వంద గజాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు సైతం ఇచ్చారని తెలిపారు. తీర అట్టి ఇండ్ల స్థలాలను పలుకుబడి ఉన్న కొంత మంది అక్రమంగా పట్టాలు చేయించుకున్నారని వాపోయారు. తమకు కేటాయించిన ఇండ్ల స్థలాలను తమకే ఇవ్వాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందించారు. అలాగే ఆర్డీఓ కార్యాలయంతో పాటు రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి

**అక్కన్నపేట, డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల ంలోని రామవరం గ్రామ పరిధిలో గల బంగారులొద్దితండాలో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ నిధుల విలువ రూ 5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను రామవరం ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, బిఆర్‌ఎస్ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజులు మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న,మాజీ మార్కెట్ చైర్మెన్ లింగాల సాయన్న,వార్డు సభ్యులు బానోతు భాస్కర్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యం

శామీర్‌పేట డిసెంబర్27,ప్రభాతవార్త : వ్యవసాయ సమాజాలను మరింత సుస్థిరత్వం చేయాలనే తన నిబద్ధతలో భాగంగా ఎఫ్ఎంసి కార్పొరేషన్ తెలంగాణలోని నారాయణపేట్ జిల్లాలో నిసంగం బండ గ్రామంలో ఒక కొత్త నీటి వడబోత ప్లాంటును నెలకొల్పుతున్నట్లుగా ప్రకటించింది.ఈ చొరవ కార్యక్రమం ఇండియాలో ఎఫ్ఎంసి యొక్క కమ్యూనిటీ ఔట్‌రిచ్ ప్రోగ్రాం అయిన ప్రాజెక్టు సమర్థ్ యొక్క భాగంగా ఉంది.అది వ్యవసాయ కుటుంబాల కొరకు పరిశుభ్రమైన,తాగునీటిని అందించాలని ఆశిస్తోంది.ఈ ప్లాంటు గంటకు 500లీటర్ల శుద్ధి చేసిన తాగునీటిని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.మరియు గ్రామంలోని 400కుపైగా కుటుంబాలకు సురక్షిత తాగునీటి ఆవశ్యకతను తీర్చగల సమర్థత కలిగి ఉంది ఈ కొత్త నీటి సరఫరా వ్యవస్థ నీటి జనిత వ్యాధులను తగ్గించగలుగుతుందని మరియు గ్రామస్థులు ఆరోగ్యం పట్ల గణనీయమైన వ్యత్యాసం చేయగలుగుతుందని ఆశించబడుతోంది.ప్రాజెక్టు సమర్థ్ అనేది భారతీయ రైతులు మెరుగైన జీవన ప్రమాణాలతో మరియు వారి కుటుంబాలు సుస్థిరత్వంగా జీవించడం పట్ల మా నిబద్ధత యొక్క వ్యక్తీకరణంగా ఉంది అన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**హుస్నాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన పొట్లపల్లి గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవసాని రాజారెడ్డి కుటుంబాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి పరామరి ్శంచి ఓదార్చారు. రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో చాడ వెంకటరెడ్డి, రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్,నాయకులు మాడిశెట్టి శ్రీధర్,గుజ్జుల రాంభూపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ సయ్యద్ సఖిబాబా తదితరులున్నారు.

## విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలి

**హుస్నాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** విద్యార్థులు,నైతిక విలువలు, సేవా భావన,సంస్కారంలాంటి సద్గునాలను అలవర్చుకోవాలని, ఇవి ఒక మంచి సమాజ నిర్మాణానికి పునాది లాంటిదని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) ప్రిన్సిపాల్ అన్నపూర్ణ అన్నారు.సోమవారం రోజున పట్టణంలోని మోడల్ పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నైతిక విలు వలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి గుణంతో మంచిపనులు చేసినప్పుడే దేశం దృడంగా ఉంటుందన్నారు.ఏఎస్ఐ భూమయ్య,పోలీస్ సిబ్బంది సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిపి

**అక్కన్నపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్, ఎంపి టిపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా వారు విద్యార్థులతో మాట్లా డుతూ రోజు వారి భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుని వారితో పాటు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి భీలునాయక్,కేశనాయక్ తండా సర్పంచ్ బానోతు రవిందర్, కపూర్‌నాయక్ తండా సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్, అక్కన్నపేట మండల ఉపాధ్యక్షుడు నక్కరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎంపిపి

**మర్కుక్, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాం చంద్రం అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పలువురికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన చెక్కులను దొడ్డి చారికి రూ.55వేలు, నీల కర్ణాకర్‌కు రూ.30వేలు, నీల కళ్యాణికి రూ.35వేలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధిని నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, రాజేశ్‌గౌడ్, వార్డు సభ్యులు ప్రభాకర్, గణేష్, మాజీ ఉపసర్పంచ్ చిన్నబోయిన కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ నర్సింగరావు, టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,జుట్టు సుధాకర్, చంద్రయ్య, వెంకటేష్, శ్రీనివాస్, స్వామిగౌడ్, బోయిని ఆంజనేయులు, ఉప్పరి యాదగిరి, నీల పోచయ్య, పెద్దబోయిని కనకయ్య, కొంచెముల కనకయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

## సఫాయి కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**ములుగు, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):** పేదవారికి ఎల్లప్పుడూ రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అండగా నిలుస్తుందని క్లబ్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ములుగు మండల పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల, బహిలంపూర్ గ్రామాల్లోని సఫాయి కార్మికులకు రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ వారు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సఫాయి కార్మికులు చాలీచాలని జీతాలు తీసుకుంటూ ఎంతగానో శ్రమిస్తూ గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని వారిని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కర్ణాకర్‌రెడ్డి, కార్యదర్శి బాబుగౌడ్, కోశాధికారి సామల నర్సింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కడపల నర్సింహారెడ్డి, జగదీష్, సందుగారి నర్సింహారెడ్డి, సభ్యులు కోడూరు భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లింగారెడ్డి, నాగులు, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, శామీర్‌పేట్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### వినియోగదారులకు మెరుగైన పనితీరును అందించడమే లక్ష్యం

నాగారం డిసెంబర్27,ప్రభాతవార్త : ఓలా ఎలక్ట్రిక్ దేశం యొక్క అతిపెద్ద ఈవి తయారీదారు దాని తాజా సాఫ్ట్‌వేర్ మువ్ ఓఎస్3 పబ్లిక్ రోల్-ఔట్‌ని ప్రకటించింది.ఈ దేశవ్యాప్త రోల్‌ఔట్ 1లక్షలకు పైగా ఓలా కస్టమర్స్ వారిని బాగా సాంకేతికంగా అదునికం చేసే వారి స్కూటర్ల నిజమైన సంభావ్యతని అన్‌లాక్ చేసే ఒవర్-ది-ఎయిర్ నవీకరణలని అందుబాటులో ఉన్న 2డబ్ల్యు ఫీచర్-రిచ్ స్వీకరించడం చూస్తుంది.మూవ్ ఓఎస్3 ఈసంవత్సరంలో ఓలా యొ్క మూడో పెద్ద సాఫ్‌వేర్ నవీకరణ,తిరుగులేని కొత్త ఆసక్తికరమైన వాటిని ఇప్పటికే ఓలా యొక్క ఎస్1 కుటుంబానికి ఉన్న పెక్కు ఫిచర్స్‌కి జోడిస్తుంది. ఎంతగానో ఎదురుచూసిన సాఫ్ట్‌వేర్ నవీకరణ స్కూటర్లలో భారీ పని తీరు మెరుగుదలలను తీసుకురావడమే కాకుండా,హెచ్చించబడ్డ ప్రాప్యత కూడా అందిస్తుంది.

## చదువుకున్న పాఠశాలకు చేయూత

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004 పదో తరగతి చదువుకున్న గూడూరి బాలకృష్ణ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తూ 2014 రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తమ్ముడి జ్ఞాపకార్థం ఉపాధ్యాయుడు గూడూరి శివాజీ పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు, మెమొంటోలతో పాటు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు.

## వెంకట్రావ్‌పేటకు గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

**తలకొండపల్లి డిసెంబర్27,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావ్ పేటకు కొత్త గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు వరలక్ష్మి, రాజేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, నాయకులు ఎల్లయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలకు ఐక్యత ఫౌండేషన్ చేయూత



**తలకొండపల్లి డిసెంబర్27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామపంచాయతీలో పురాతన దేవాలయాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా గ్రామంలో గల మద్దెలమ్మ గుడికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి, గౌరపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్, పద్మశాలి సంఘం నాయకులు మసన శీను కృష్ణయ్య, వెంకటయ్య, చంద్రయ్య, వెంకటయ్య, దశరథం శీను, శేఖర్, గ్రామపెద్దలు ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ భరత్ రెడ్డి, బోయ కిషన్ బోల్గం శివ శ్రీశైలం ,పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి డిసెంబర్27,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పాతకోట తండా గ్రామానికి చెందిన ఆర్.ప్రశాంత్ ఎస్ఐ, కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో రన్నింగ్ చేస్తూ కింద పడిపోయి బ్లైడ్ వంతింగ్ చేసుకొని ఎల్‌బినగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా కొర్ర తావుర్య నాయక్ చేతలు మీదుగా 10వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని తండ్రికి అందజేశారు. ఈకార్యక్రమంలో కొర్ర తావుర్య నాయక్, కిషన్ నాయక్, సాయికుమార్, పాల్గొన్నారు.

## దైవం మానవరూపంలో ...

### అయ్యప్పలకు అన్నదానం చేసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్



అయ్యప్పకు నైవేద్యం తీసికెళ్తున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ రామయ్య

**నందిగామ డిసెంబర్27,ప్రభాతవార్త :**
స్పందించే దాన గుణం..ఎల్లప్పుడు పరిమళిస్తుంది. మారవసేవయే మాధవసేవగా ఎంచుకొని ఎంతోమంది భగవంతుని కృపకు పాత్రులవుతున్నారు. నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో సర్కిల్ ఇన్స్ పెక్టర్ రామయ్య కుటుంబ సభ్యులు, స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ...అయ్యప్ప మాలాధారణ..నియమాల అయ్యప్ప దీవెనలు అందరికి ఉండాలని, అందరూ బాగుండాలి, అందరికి మంచి జరగాలని వేడుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు సిహెచ్ రామయ్యను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ వేడుకల్లో నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ వి.రాంరెడ్డి, గురుస్వాములు బి.లక్ష్మయ్య యాదవ్, హరీజీవన్, బి.సుదర్శన్ గౌడ్, ఎంపిటిసి చంద్రాపాల్ రెడ్డి, చించోటి కృష్ణాగౌడ్, శ్రీకాంత్ గౌడ్, మల్లేష్, బి.జంగయ్య గౌడ్, తుమ్మల నర్సింలు, జాంగారి రాములు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న నర్సరీ పనులు



ఎదిర గ్రామంలో మట్టి ప్యాకెట్లు నింపుతున్న కూలీలు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 27,(ప్రభాతవార్త):**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగ చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మొక్కల పెంపకం పనులు ముమ్మరంగ కొనసాగుతున్నాయి. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని 24గ్రామ పంచాయితీలలో నర్సరీలను ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 10వేల మొక్కలు పెంచాలని అధికారులు ఆదేశాలు జారి చేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతం అన్ని నర్సరీలలో మట్టి, ఎరువులు సేకరించి ప్యాకెట్లు నింపె పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్యాకెట్లు నింపె పనులు పూర్తి చేసి మొక్కలు పెంచె పనులు చేపట్టనున్నట్లు వారు వివరించారు.

## బిజెపి మహిళా మోర్చా కొత్తూర్ మండల కమిటీ ఎన్నిక

**కొత్తూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసమావేశంలో మహిళా మోర్చా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో బీజేపీ పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా తీగాపూర్ గ్రామానికి చెందిన గోనె ఉమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యాదమ్మ, తీగాపూర్ గ్రామానికి చెందిన బైరంపల్లి సరస్వతి, పెంజర్ల గ్రామానికి చెందిన సంగెం హేమలత(సంధ్య), మల్లాపూర్ గ్రామానికి చెందిన చిట్టెడు కల్పన, ప్రధాన కార్యదర్శిగా మల్లాపూర్ గ్రామానికి చెందిన చిట్టేడు మహేశ్వరి నియమించడం జరిగింది. ఈసమావేశంలో కొత్తూర్ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోనె ఉమాదేవి, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, గణేష్, ఎమ్మె వెంకటయ్య, శివకుమార్, అంబటి శ్రీశైలం తదితరులు ఉన్నారు.



నూతన అధ్యక్షురాలు ఉమాదేవికి నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

# రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయడం సబబు కాదు



పోలీస్‌స్టేషన్‌లో జర్నలిస్టు శంకర్‌పై ఫిర్యాదు చేస్తున్న వీర్లపల్లి శంకర్ తదితరులు



ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

### షాద్‌నగర్‌లో

**షాద్‌నగర్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త) :** దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని, అలాంటి కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయడం కోసం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొత్తపార్టీ పెడుతున్నాడు అని అసత్య ప్రకటన చేస్తూ శంకర్ అనే జర్నలిస్టు ట్విట్టర్‌లో పోస్టు చేయడం హేయమైన చర్య అని టీపీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం రాత్రి టీపీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో జర్నలిస్టు శంకర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు అనే వారు సమాజానికి మంచి చేయాలని కాని ఇలాంటి తప్పుడు వార్తలు రాసి ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించడం మంచిది కాదని ఆయన అన్నారు. జర్నలిస్టు శంకర్ తన ట్విటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి త్వరలో తెలంగాణలో కొత్త పార్టీ పెడుతున్నారని, పార్టీ పేరు తెలంగాణ సామాజిక కాంగ్రెస్ పార్టీగా ఉండే అవకాశం ఉందని కల్పిత వార్త రాసి ప్రజల్లో అసత్య ప్రచారం చేయడం వల్ల కాంగ్రెస్‌కు ఎంతో నష్టం జరుగుతుందని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ వ్యవహారం వెనుక ఎవరెవరు ఉన్నారో కనిపెట్టి బయటపెట్టాలని ఆయన పోలీస్ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, బాలరాజ్‌గౌడ్, చెన్నయ్య, పురుషోత్తంరెడ్డి, ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో

**షాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేసి రాజకీయంగా నష్టం కలిగించే కుట్రలో భాగంగా జర్నలిస్టు శంకర్ తప్పుడు ట్వీట్లు చేస్తున్న అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాధ్యతయుతమైన ఎంపీ పదవితో పాటు ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై నిరాధారమైన ట్వీట్లు చేసిన జర్నలిస్టు శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు రవీందర్‌నాయక్, శేఖర్, మల్లేష్, నర్సింలు, జంగయ్య, ఖుద్దూస్, అశ్వక్, శ్రీనివాస్, యాదయ్య, కృష్ణ, ఆంజనేయులు, యాదయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, శ్రీకాంత్ ఉన్నారు.



కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

### కొందుర్గు మండలంలో

**కొందుర్గు, డిసెంబర్ 27, (ప్రభాతవార్త) :** ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేసి రాజకీయంగా నష్టం కల్గించే కుట్రలో భాగంగా ట్విట్టర్‌లో పోస్టులు చేస్తున్న జర్నలిస్టు శంకర్‌పై మంగళవారం నాడు కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. బాధ్యతయుతమైన లోక్‌సభ సభ్యునిగా పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డిపై జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌పై నిరాధారకరమైన ట్వీట్లు చేసిన జర్నలిస్టు శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వైభవంగా అతిరుద్ర మహాయజ్ఞం రథోత్సవం..

## -అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు..-పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్



రథోత్సవానికి తరలివచ్చిన భక్తులు



అతిరుద్ర మహా యజ్ఞం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
పట్టణంలోని చిగుర్లపల్లి మైదానంలో ఆధ్యాత్మిక సేవామండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అతిరుద్ర మహాయజ్ఞానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వారం రోజులుగా కొనసాగుతున్న అతిరుద్ర మహాయజ్ఞం ప్రధాన ఘట్టమైన పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా కొనసాగింది. వికారాబాద్ పుర వీధులు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఈ రథోత్సవానికి మహిళలు, చిన్నారులు, యువకులు భారీగా తరలివచ్చారు. కోలాటాలతో పార్వతీ పరమేశ్వరుల రథోత్సవ ఊరేగింపు వైభవంగా కొనసాగింది. 7వ రోజు మంగళవారం పూజా కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ లు పాల్గొన్నారు. ఈ హోమ యజ్ఞం పూజా కార్యక్రమాల్లో దాదాపు 30 మంది దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అతిరుద్ర మహాయజ్ఞం పూజా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం భద్ర కల్యాణం, మహాగణపతి పూజ, రుద్రాభిషేకం, శత చండి, రాజశ్యామల హోమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను వీక్షించేందుకు వికారాబాద్ పట్టణ ప్రజలతో పాటు చుట్టూర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## జిపి భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు

### -బిఆర్ఎస్ నాయకులు హర్షం



**తలకొండపల్లి డిసెంబర్27,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు భవనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ బిల్డింగులను మంజూరు చేసినందుకు మండల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండల మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, రైతు కమిటీ నాయకులు నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ బిల్డింగ్ మంజూరుకు కృషి చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే యాదవ్‌కు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు ఒక గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20లక్షల రూపాయల చొప్పున మండలంలోని 10 గ్రామపంచాయతీలకు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్, చెన్నారం, బల్లులపల్లి తండా, అంతారం, పడమటి తండా, వీరన్నపల్లి ,గౌరిపల్లి, మాదాయపల్లి, వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీలకు ఒక గ్రామ పంచాయతీకి 20లక్షల రూపాయలు చొప్పున ఎంజిఎన్ఆర్ఇజీఎస్ నిధులు ద్వారా మంజూరు ఇవ్వడం అభినందనీయమన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్‌కు అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల అవసరాలకు సౌకర్యం కల్పించాలన్నారు. బిఆంఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మార్కెట్ మాజీ కమిటీ అధ్యక్షుడు దసరత్ నాయక్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి అందరూ సహకరించాలి



కొండాపూర్ సంస్కృతి కళాశాలలో స్వచ్ఛసర్వేక్షన్ ఓటింగ్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ప్రమాదం ఉందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ నమోదు అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఆమె విద్యార్థులకు సూచించారు. తినే పదార్థాల్లో, త్రాగే పానీయాల్లో ప్లాస్టిక్, రసాయనాలు ఉంటున్నాయని వీటి వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవడం ద్వారా రోగాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ పద్దతులను పాటించాలని సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు సార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు వచ్చిందని పట్టణంలో పరిశుభ్రతను మరింత పెంచుతుతున్నామని తెలిపారు. చెత్తను బయట వేయకూడదని చెత్త కుండీలను వినియోగించాలని, బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్రాల విసర్జన నిషేధమన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛసర్వేక్షన్ అధికారి యోగేష్, వర్క్ఇన్స్పెక్టర్ రాకేశ్, బిల్‌కలెక్టర్లు శివకుమార్, శివయ్య, మల్లేశ్, మహేందర్, గణేశ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకుశాపూర్‌లో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



అంకుశాపూర్‌లో మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లో ఇటీవల మృతి చెందిన ఇరువురు కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వార పంపించిన అయిదు వేల రూపాయల నగదును బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. గ్రామంలోని మేడబోయిన కలమ్మ, ఎం. అజయ్‌కుమార్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పేద కుటుంబాలకు సహాయం అందించాలనే మంచి ఆలోచనతో మంత్రి మల్లారెడ్డి ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయలు పంపించగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చింతల గోపాల్ రెడ్డి, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మహీపాల్, ఎం. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌ను కలిసిన జిల్లా నాయకులు



టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న వికారాబాద్ టీఎన్‌జీఓ నాయకులు

**వికారాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
టీఎన్‌జీఓ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా మంగళవారం నగరంలోని టీఎన్‌జీఓ కార్యాలయంలో టీఎన్‌జీఓ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాజేందర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌లను జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజ్మీత్ పాష, జిల్లా కోశాధికారి రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ రజకసంఘం నూతన కమిటీ ఎన్నిక



**నాగారం డిసెంబర్27,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ రజక సంఘం నూతన కమిటీని నియామించారు. మాజీ అధ్యక్షుడు అన్నంరాజు గంగయ్య, అన్నంరాజు సురేష్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా అన్నంరాజు మహేష్, అన్నంరాజు రవికుమార్ (టిల్లు) వైస్ ప్రెసిడెంట్ అన్నం రాజు గణేష్, అన్నంరాజు నర్సింగ్ రావు ,జాయింట్ సెక్రెటరీ అన్నంరాజు నరేష్, కోశాధికారి అన్నంరాజు హరిబాబు, నియమితులయ్యారు. ఈ సందర్భంగ అధ్యక్షుడు మాట్లాడుతూ..నాపై నమ్మకంతో నియమించిన అధ్యక్ష పదవికి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంపూర్ణ న్యాయం చేస్తానని నూతన అధ్యక్షుడు అన్నం రాజు మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జనరల్ సెక్రెటరీ మధు, సంఘం పెద్దలు, శంకరయ్య, పాపయ్య, యాదగిరి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో ఘనంగా అయ్యప్ప స్వామి పంబారట్టు పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం పంబారట్టు పూజా కార్యక్రమాలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంఛార్జీ మురళీధర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ.సురేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు నానావత్ బిక్కునాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు బాలగోని వెంకటేశ్ గౌడ్, చింతల రాజశేఖర్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి రాజశేఖర్, మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మీనారాయణ, నాయకులు బి. సత్తిరెడ్డి, బి. శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రాధారపు శ్రీశైలం, బాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



.అన్నోజిగూడలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పంబారట్టు పూజా కార్యక్రమానికి హాజరైన బీజేపీ మధ్యప్రదేశ్ ఇంఛార్జీ మురళీధర్ రావు, చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

## ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అండగా ఉంటా: శేఖర్‌రెడ్డి



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న శేఖర్‌రెడ్డి

**యాచారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త**
ఆపదలో ఉన్న పేద ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల నర్సింహ గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతుండడంతో విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## రేవంత్‌రెడ్డిపై శంకర్ తప్పుడు ప్రకటనతో ఫిర్యాదు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై న్యూస్ 9 యూట్యూబ్ చానల్ ప్రతినిధి శంకర్ ట్విట్టర్‌లో తప్పుడు ప్రకటన చేయడంపై మంగళవారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఘట్‌కేసర్ మండల నాయకులు ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు అందజేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసి కాంగ్రెస్‌పార్టీకి నష్టం కల్గించేలా జర్నలిస్ట్ శంకర్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసేలా వ్యాఖ్యలు చేసిన అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నాయకులు సీఐని కోరారు. పోచారం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఓబీసీ సెల్ కన్వీనర్ బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, ఘణాపూర్ గ్రామ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల బీసీ సెల్ అధ్యక్షులు సంగితం భద్రయ్య, వరికుప్పల వెంకటేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మండల ఎస్‌సీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ శ్రావణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ తదితరులు

